మా కస్టమర్ దేవుళ్ళకు క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి మరియు ఉగాది శుభాకాంక్షలతో...
జయశ్రీ సూపర్ మార్కెట్
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి 2000/- కొనుగోలుపై స్క్రాచ్ కార్డ్ పొందండి
50/- ల నుంచి 5,000/- వరకు తక్షణ నగదు బహుమతి అందుకోండి
16-11-2023 నుండి ఆఫర్ ప్రారంభం
వాట్సాప్ ఆర్డర్ కొరకు : 98491 99396, 95530 73739
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (నెహ్రూ బజార్, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (వాటర్ ట్యాంక్ ఎదురు వీధి, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (గ్రీన్ పార్క్ రెస్టారెంట్ ఎదురు, కంభం)
1500/- ఆపై కొనుగోలు పై ఉచిత హోమ్ డెలివరి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 07 గురువారం సంపుటి : 27 సంచిక : 269

## జనగణమన లో మంత్రి సురేష్



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం పాత బస్టాండ్ సెంటర్లోని గడియార స్తంభం వద్ద బుధవారం ఉదయం జాతీయ గీతం ఆలాపన లో మంత్రి సురేష్ పాల్గొన్నారు. ఆ సమయంలో అటుగా వెళ్తున్న ఆయన కారు దిగి జనగణమన గీతాన్ని ఆలపించారు.గత కొన్ని రోజులుగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుసుకొని అభినందించారు.

## ఇసుక కొరత తో ఇక్కట్లు



**- నిలిచిన ఇళ్ళ నిర్మాణాలు**

**- ఎన్నికల కోడ్ వస్తె బిల్లులు ఎలా ?**

అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అందరికీ ఇల్లు పథకంలో భాగంగా ఇల్లు భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వం పట్టాలు అందజేసింది. ఇల్లు నిర్మించుకునేందుకు ఇసుకను ఉచితంగా సిమెంట్, ఇనుము ను రాయితీ పై అందిస్తోంది. ఇసుకను సచివాలయం లో ఎమినిటీస్ సెక్రెటరీ ద్వారా కూపన్లు అందజేసి లబ్ధిదారులు ఇసుక పాయింట్ వద్ద నుండి రవాణా చార్జీలతో ఇల్లు నిర్మించుకునే స్థలం వద్దకు తీసుకువెళ్ళి ఇంటి నిర్మాణం ను పూర్తి చేసుకుంటున్నారు. అయితే 3 వారాల నుండి ఇసుక లేక పోవడం తో ఇళ్ల నిర్మాణాలు 2లో

## పేద ప్రజల నడ్డి విరుస్తున్న జగన్ సర్కార్



**- విద్యుత్ దోపిడీ పై బీజేపీ ధర్నా**

అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారుల నడ్డి విరుస్తుందని భారతీయ జనతా పార్టీ ఆరోపించింది. బుధవారం బీజేపి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట పార్టీనాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ అధికారిక డేటా ప్రకారం గృహ వినియోగదారుల సగటు ధర టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 2018-19 లో యూనిట్ కు 5.45 కాగా, 2019-20 లో వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే సగటు కరెంటు రేటు రూ. యూనిట్‌కు 6.02గా మారింది అన్నారు. 2020-21లో ఇది మరింత పెరిగి రూ. యూనిట్‌కు రూ.6.51,2021-22లో యూనిట్‌కు 6.97 అయింది అని అన్నారు. అంటే కేవలం మూడేళ్లలో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం కరెంట్ రేటును రూ. యూనిట్‌కు 1.52 పెంచిందని విమర్శించారు.ఇంత విపరీతంగా 2లో

## గెలుపు గుర్రం ఎక్కేది ఎవరో ?





**- నియోజకవర్గంలో దూసుకుపోతున్న ఎరిక్షన్ బాబు**

**- సంక్షేమ పథకాలు శ్రీరామరక్ష అంటున్న సురేష్**

**- అభ్యర్థులు మారితే గెలుపు ఎవరిది?**

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం) : ఎర్రగొండపాలెం ఎస్సీ నియోజకవర్గం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారుతోంది. నియోజకవర్గం ఏర్పడిన తర్వాత వైకాపా అధికారంలో ఉంది. రెండు దఫాలుగా వైకాపా,అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించాయి.ఇక్కడ నుండి టిడిపి ఏ మాత్రం ప్రభావం చూపని పరిస్థితి.అయితే గత రెండు మూడు సంవత్సరాలుగా నియోజకవర్గం లో మార్పు కనిపిస్తుంది. అధికార వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి వ్యతిరేకంగా అనేదాని కంటే, ఇక్కడ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిసురేష్ కు వ్యతిరేకంగా అనేది విస్పష్టం.

**బరిలో ఎరిక్షన్ బాబు...**

యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున గూడూరి ఎరిక్షన్ బాబు పేరు ఖరారు అయ్యింది. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, 2లో

# బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళి



అగ్ని న్యూస్, గిద్దలూరు:డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బిజెపి నాయకులు నివాళులు అర్పించి,అంబెడ్కర్ సేవలను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రామాంజనేయులు, గిద్దలూరు నియోజకవర్గ కో కన్వీనర్ గుమ్మ రాముడు,చంద్రపిడతల రమేష్ రెడ్డి మొదలైన నాయకులు పాల్గొన్నారు.

# ఇసుక కొరత తో ఇక్కట్లు

నిలిచిపోయాయి.ఇసుక లేకపోతే నిర్మాణాలలో ఆలస్యం అవుతోందని తాము ఇల్లు ఎలా నిర్మించాలి అని లబ్ధి దారులువాపోతున్నారు.మరో రెండు నెలల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికలకోడ్ వస్తే తాము నిర్మించిన నిర్మాణాలకు సంబందించిన బిల్లులు వస్తాయో రావోనని ఇసుక కొరత తమకు వచ్చే బిల్లులపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సకాలంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని లబ్ధి దారులు కోరుతున్నారు.

# పేద ప్రజల నడ్డి విరుస్తున్న జగన్ సర్కార్

పెరగడానికి కారణం ఏమిటి? విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం లేదా పంపిణీ ఖర్చు పెరగడం వల్లనా?అని ప్రశ్నించారు పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహించడానికి, మెరుగు పరచడానికి అనేక పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించిన మనదూరదృష్టి గల ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తు, గత మూడేళ్లలో విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం  పంపిణీ ఖర్చు వాస్తవానికి తగ్గించిందని తెలిపారు.ఏపీలో విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ ఖర్చు రూ. 2018-19లో యూనిట్‌కు 5.08, రూ. 2019-20లో యూనిట్‌కు 4.96, రూ. 2020-21లో యూనిట్‌కు 4.85, అని , రెగ్యులేటరీ కవిఎషన్ డేటా ప్రకారం 2021-22లో యూనిట్‌కు 4.77 అయింది అని అన్నారు. అలాంటప్పుడు  వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రస్తుత ధరలను ఎందుకు  పెంచుతోంది? అని ప్రశ్నించారు.దీనికి కారణం వారి నిర్వహణ లోపం, అవినీతి, ప్రజాకర్షణ పథకాలు అని పేర్కొన్నారు.వైఎస్ ఆర్‌సీపీ ప్రభుత్వం విద్యుత్ రంగ ఆర్థిక  నిర్వహణలో విఫలమై, అప్పులు చేసి నష్టాలను మూటగట్టుకుంది అని జగన్ సర్కారు పై మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అవినీతి, బంధుప్రీతిలో కూరుకుపోయి, వారి సన్నిహితులకు, బంధువులకు కాంట్రాక్టులు, రాయితీలు కట్టబెట్టిందని, విద్యుత్ రంగం యొక్క సుస్థిరతను  పట్టించు కోకుండా ఉచితం పేరు తో నష్టాల బాటపట్టించిదన్నారు.ఫలితంగా దేశంలోనే అత్యధిక కరెంట్ ధరలతో ఏపీలోని సామాన్య ప్రజలపై వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం భారం మోపింది అని అన్నారు.విద్యుత్ మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, భారతదేశంలో గృహ వినియోగదారుల సగటు ప్రస్తుత రేటు రూ2020-21లో యూనిట్‌కు రూ. 4.43గా ఉంది. ఏపీలో యూనిట్‌కు రూ.6.51. అంటే, జాతీయ సగటు కంటే 47శాతం ఎక్కువ విద్యుత్ కోసం చెల్లిస్తున్నామని వివరించారు.అనంతరం విద్యుత్ శాఖ ఇంజనీర్ కు అధికధరలను నియంత్రణ చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్,మద్దెల లక్ష్మి, కంబం వెంకటరమణ,పొట్టి సుబ్బారావు, శివప్రసాద్ రెడ్డి, లక్ష్మి రెడ్డి,పైడిమర్రి శ్రీనివాసులు, బొంతల కృష్ణ, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంధకారానికి కంటి అద్దాలు వెలుగు



అగ్నిన్యూస్,మార్కాపురం:అంధకారానికి కంటి అద్దాలు వెలుగు నింపుతాయని 11వ వార్డు ఇంచార్జ్ ఉత్తమ్ కుమార్ తెలిపారు.పట్టణంలో ఎస్సీ బీసీ కాలనీ నందు ప్రభుత్వ పాఠశాలలో బుధవారం వై ఎస్ ఆర్ కంటి వెలుగు కార్యక్రమంనిర్వహించారు.  ఈ కార్యక్రమంలో 9 మందివిద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు.విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వంపెద్దపీట వేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు హేమలత, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## ప్రమాదకరం గా మారిన యూటర్న్

### - సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



అగ్ని న్యూస్, కంభం: అమరావతి – అనంతపురం జాతీయ రహదారిపై కంభం సమీపంలో యూటర్న్ వద్ద ప్రమాదం తప్పింది. 13 మంది అయ్యప్ప స్వాములతో శబరిమల యాత్ర ముగించుకొని నరసరావుపేట జిల్లా సత్తెనపల్లి కి తిరుగు ప్రయాణం అయ్యారు. కంభం సమీపంలోకి రాగానే యూటర్న్ కనిపించక పోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఎవ్వరికి ఏం కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులని ప్రజలు కోరుతున్నారు. నాలుగు రోజులకు ఒకసారి ఇలాంటి ప్రమాదాలు ఆ యూటర్న్ సమీపంలో జరుగుతున్నా అధికారుల తీరు మారటం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూటర్న్ సమీపంలో ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు ఇప్పటికైనా సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.



## అంబేద్కర్ కి ఘన నివాళి



అగ్ని న్యూస్, మార్కాపురంభారత రాజ్యాంగం రచనలో ముఖ్యులు, దార్శనికుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని,ఆయన జీవితం మనందరికీ ఆదర్శం కావాలి అని సబ్ కలెక్టర్ సేదు మాధవన్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కార్యాలయంలోఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మంజునాథ రెడ్డి,సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది,తహశీల్దార్ కార్యాలయంసిబ్బంది పాల్గొన్నారు

## పంట నష్టాన్ని అంచనా వేసిన ఏఓ బుజ్జి బాయి

### - అగ్ని న్యూస్ కి స్పందన



అగ్ని న్యూస్, పెద్దారవీడు: అగ్ని న్యూస్ లో ప్రచురించిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో పొగాకు రైతుల"ఆశలకు పొగ"అనే శీర్షికపై స్పందించిన వ్యవసాయ శాఖ అధికారిని బుజ్జి బాయ్ మండలంలో అకాల వర్షం వల్ల నష్టపోయిన బద్వీటి చర్లపల్లి సానికవరం మద్దల కట్ట గ్రామాలలో పొలాలను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత రెండు రోజులు తుఫాన్ కారణంగా వర్షాలకు గ్రామాలల్లో నేల కు వరిగిన ,, వర్షపు నీటితో పడిపోయిన పంటలను మండల వ్యవసాయ అధికారి సందర్శించి రైతులకు పంటలకు సంబంధించిన అధిక వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు అందజేయడం జరిగింది. ఈ క్రమంలో మద్దల కట్ట గ్రామంలోని రైతులు పొగాకు మిరప ,కంది, వంటి పంటలు పూర్తిగా నేలకొరిగాయి అనీ దీనివలన దీగుబడి పెద్ద ఎత్తున తగ్గుతుందని పంట నష్టం ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయి,వ్యవసాయ సహాయకులు లాలూ రవి, రైతులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన దార్శనికుడు అంబేద్కర్



అగ్ని న్యూస్, మార్కాపురం: అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన దార్శనికుడు డా బి ఆర్ అంబేద్కర్ అని మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. జార్జ్ ఇంజనీరింగ్ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సురేష్ హాజరై డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు తమ సందేశం లో భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి,దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహనేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పిచ్చయ్యత్రిపురాంతకం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, కే సి చ్ ఓబుల్ రెడ్డి, పోరెడ్డి చెంచి రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, ఎన్ ఎస్ ఎస్ సురేష్ కుమార్, వివిధ విభాగాధిపతులు,అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితో పాటు ఎన్ ఎస్ ఎస్ వాలెంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నరసింహులు ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్‌బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి ఎం పీపీ సూరెడ్డి భూలక్ష్మి, ఎంపీడీఓ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మహోన్నతమైన వ్యక్తి భారతీయ న్యాయవాది, ఆర్థికశాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని ఆయన అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు అని కొనియాడారు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అని అన్నారు. ఈ కార్యక్రమం లో సూరెడ్డి సుబ్బారెడ్డి, పంచాయితీ కార్యదర్శులు కాలంగి శ్రీనివాసులు, గోసు పద్మ, గీతా, మోహన్ రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేద్దాం

- చైర్మన్ చిర్లంచర్ల



అగ్ని న్యూస్,మార్కాపురం: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆ మహనీయుని విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళి కృష్ణ, పట్టణ వైసిపి అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె ఇస్మాయిల్,కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ చిర్లంచర్ల మాట్లాడుతూ మహనీయుడు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దారివేముల హర్షిత బాబి,కె. నగేష్,యం. సిరాజ్ బేగ్, ది. కరిముల్లా, పార్టీ నాయకులు యం. ఉత్తమ్ కుమార్,కురాటి చెన్న కేశవులు తదితరులు పాల్గొని అంబేద్కర్ కు నివాళులు అర్పించారు.

## తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- బి జె పి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ




అగ్ని న్యూస్, మార్కాపురం: జిల్లాలో మిచాంగ్ తుఫాను వల్ల చాలా పంట నష్టమైందని మిరప పంట, పొగాకు, పప్పు, శనగలు, మినుములు, చాలా రకముల పంటలకు నష్టం వాటిల్లింది అని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ అన్నారు. ఆయన బుధవారం బీజేపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పీ వీ కృష్ణారావు తో కలిసి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సాగుచేసిన మిరప పంటకు వచ్చే సమయంలో తుఫాను వల్ల పంట నష్టము వచ్చిందని మార్కాపురం అసెంబ్లీ, ఎర్రగొండపాలెం అసెంబ్లీ,గిద్దలూరు, కనిగిరి అసెంబ్లీలో, మిరప పంట సుమారు 1500 ఎకరాలు నష్టమైందని తెలిపారు. ఒంగోలు, చిన్న గంజాము, కొండేపి పరిసర ప్రాంతంలో సుమారు పదివేల హెక్టర్లు, పొగాకు, పప్పు శనగలు,మినుము మొదలగునవి పంటనష్టం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం పరిశీలించి నష్టపరిహారం ఇవ్వాలని తెలిపారు. మిచంగ్ తుఫాను వల్ల నష్టపోయిన కౌలు రైతులకు ప్రభుత్వము నష్టపరిహారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శాతరాజుపల్లి చంద్రశేఖర్, మార్కాపురం మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పొట్టి సుబ్బారావు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ బాటలో నడుద్దాం - ఎంపీడీవో



అగ్ని న్యూస్,మార్కాపురం: యం పి డి ఓ తోట చందన ఆధ్వర్యంలో డా బి ఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లబోతుల కొండయ్య హాజరయ్యారు. సమాజానికి డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషిని కొండయ్య స్మరించుకున్నారు. రాజ్యాంగ రచయితగా ఆయన చేసిన సేవను గుర్తు చేసి అంబేద్కర్ వల్ల బీసీ ఎస్సీ ఎస్టీ కులాల నుంచి ఎంతో మంది మంత్రులు అయ్యారని వివరించారు. ఎంపిడిఓ చందన మాట్లాడుతూ సామాన్యుడు అయిన డాక్టర్ అంబేద్కర్ భారతరత్నగా పేరొందడం వెనుక అంబేద్కర్ జీవితంలో విద్య యొక్క ప్రాధాన్యతను గురించి వివరించారు. ఉన్నత స్థాయికి వెళ్లి కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో విద్య ని అభ్యసించారని అన్నారు. అలానే మన మండల ప్రజలు కూడా మంచి విద్యావంతులై సమాజానికి పాటు పడాలని యంపిడిఓ చందన ఆశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, డీఎల్డీవో కార్యాలయ సిబ్బంది,ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జవ్వాజి జన్మదిన వేడుకలు




అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దరిమడుగు మాజీ సర్పంచి జవ్వాజి రామాంజుల రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం దరిమడుగు గ్రామంలో అట్టహా సం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రామాంజులరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి తినిపించారు. అనంతరం పలువురు మండల, గ్రామ, నాయకులు రామాంజులరెడ్డి అభిమానులు కార్యక్రమంలో పాల్గొని పూలమాలలు, శాలువాలతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎయంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, తర్లుపాడు మండల పార్టీ అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు బొగ్గు శేఖర్ రెడ్డి, నాయకులు గుంటక శ్రీనివాస్ రెడ్డి,మాలపాటి వెంకటరెడ్డి, జార్జి కాలేజీ రామాంజులరెడ్డి,నరసింహా రెడ్డి, మల్లికార్జున రెడ్డి, అశోక్ రెడ్డి, కొత్త శ్రీనివాస్ రెడ్డి,గంగరాజు, సింహాద్రి, యోహాను,సుధాకర్ పాల్గొన్నారు.






Cell:9052053003

RR MAN POWERS Your Success is Our Motivation

R R MAN POWER SERVICES

: Our Services :

Security,Bouncers,House Keeping Service,
Garden Work Service,office Boys Service.





Door No .1-0,
Markapur Court Center, 4th Class Employees Complex,
MARKAPUR ,Prakasam Dist, Andhra pradesh,
aravind@rrmanpowers.com
info@rrmanpowers.com
www.rrmanpowers.com

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


## ఉపాధి హామీ కూలీల అకౌంట్ కి ఆధార్ అనుసంధానం తప్పనిసరి

- ఏపీఓ సాంబ శివయ్య



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలో ఉపాధి హామీ కూలీల అకౌంట్ కి ఆధార్ కచ్చితంగా అనుసంధానం చేయాలి అని ఏ పీఓ సాంబ శివయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలిపారు.మండలంలో ని ఉపాధి హామీ కార్యాలయం లో ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్ లకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీఓ పాల్గొన్నారు. ఏపీఓ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల అకౌంట్ కి ఆధార్ కచ్చితంగా అనుసంధానం చేయాలి అని తెలిపారు. అనుసంధానం చేయని కూలీల పేర్లు తొలగించడం జరుగుతుందని కాబట్టి గ్రామాలలోని కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్లు సంప్రదించి అకౌంట్ కి ఆధార్ ని 20 వ తేదీ లోపు అనుసంధానం చేపించుకోవాలని తెలిపారు.మార్కాపురం లోని పోస్ట్ ఆఫీస్ నందు కూడా ఈ సౌకర్యం అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసి మంత్రు నాయక్,టెక్నికల్ అసిస్టెంట్ లు,ఫీల్డ్అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కెవిపిఎస్, వ్యకాస ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



Dr. B.R. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మార్కాపురం కోర్టు సెంటర్ లో విగ్రహానికి నివాళి కేవీపీస్, వ్యవసాయకార్మిక సంఘం

అగ్ని న్యూస్, మార్కాపురం: కెవిపిఎస్, వ్యకాస ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవాజి రాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, దళిత బలహీన వర్గాలపై ఆర్థిక సామాజిక దోపిడీలు చేస్తున్నారని, క్రిస్టియన్ మైనార్టీల పైన దాడులు పెరిగాయని భారతదేశంలో లౌకిక తత్వాన్ని కాపాడుకునే బాధ్యత మనపై ఉందని అంబేద్కర్ స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ బాలనాగయ్య కెవిపిఎస్ నాయకులు కే నాగరాజు, పి కాశయ్య, ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి సమస్యల పరిష్కరించాలి



అగ్ని న్యూస్, గిద్దలూరు:: అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల ఏసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడీ కార్యకర్తలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ నాయకురాలు డి స్వర్ణ మాట్లాడుతూ తాము గర్భిణీలకు, బాలింతలకు,చిన్నారులకు అనేక సేవలు అందిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు.నిత్యవసర సరుకులు ధరలు డీజిల్, పెట్రోల్ ,విద్యుత్ చార్జీలు, గ్యాస్ ధరలు లు పెరుగుతున్నా వేతనాలు మాత్రం పెరగలేదని అన్నారు.కేంద్రాల నిర్వహణ, బిల్లులుసకాలంలో మంజూరు కాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో వైయస్సార్ పార్టీ అధికారం లోకి వస్తే తెలంగాణ కన్నా ఆంధ్రాలో అంగన్వాడీ కార్యకర్తలకు వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టో పెట్టి నాలుగున్నర సంవత్సరాల అవుతున్న అంగన్వాడీ కార్యకర్తలకు ఒక రూపాయి వేతనం పెంచకుండా వెట్టి చాకిరి చేయించు కుంటున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 8వ తారీకు నుంచి అంగన్వాడి సెంటర్లకు తాళాలు వేసి నిరవధిక సమ్మె చేస్తున్నామని, ఈ సమ్మెను ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యుదయ భావాలు కలిగిన వారు జయప్రదం కోసం సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్కె అన్వర్ అంగన్వాడి యూనియన్ నాయకులు కొండమ్మ ,ఆదిలక్ష్మి, మున్నా, సోములు బాయ్ ,భారతి కృష్ణకుమారి ,తదితరులు పాల్గొన్నారు.

---

# వాసవి లో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం




అగ్ని న్యూస్, మార్కాపురం: స్థానిక వాసవి స్కూల్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కందెపు రంగయ్య, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ రచన లో చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రంజిత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గెలుపు గుర్రం ఎక్కేది ఎవరో ?

**మొదటి పేజి తరువాయి .....**

ఇప్పటికే ఎరిక్షన్ బాబు పేరు ప్రకటించారు.ఎరిక్షన్ కూడా నియోజకవర్గం లో పార్టీ నాయకుల తో సఖ్యతగా ఉంటూ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.పార్టీలో తొలినుంచి నిఖార్సయిన కార్యకర్తగా, నాయకునిగా పేరు తెచ్చుకున్నారు. పార్టీ రాష్ట్ర స్థాయి కార్యక్రమాల నిర్వహణలో కూడా ఎరిక్షన్ బాబు తనకంటూ గుర్తింపు పొందారుమంచి వాగ్ధాటి, సబ్జెక్టు పై అవగాహన తో మాట్లాడడం ద్వారా పార్టీ లో గుర్తింపు పొందారు .యర్రగొండపాలెం నియోజకవర్గం లో అంతా బాగానే ఉంది అని అనుకున్నా,, పార్టీ లోకి ఒక వర్గం గూడూరి కి వ్యతిరేకంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## వైకాపా నుంచి మంత్రి సురేష్ ...

రాష్ట్ర మంత్రి గా సురేష్ మంచి పాపులారిటీ సంపాదించారు. ముఖ్యమంత్రి జగన్ దగ్గర మంచి గుర్తింపు వచ్చింది. అయితే నియోజకవర్గం లోఏ మండలం చూసినా వ్యతిరేక వర్గం తయారై, మంత్రి సురేష్ కు కొత్త చిక్కులుతెచ్చి పెట్టింది.దీంతో పాటు సామాన్య ప్రజలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని జనం ఆరోపిస్తున్నారు.మంత్రిసురేష్ బరిలో ఉంటే ఎదురీతతప్పదని పార్టీ అంతర్గత సర్వేల్లో తేలింది అని పార్టీ నాయకులు గుసగుసలాడుకుంటున్నారు. అందుకే అధిష్టానం మంత్రి ని మార్చాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ నుండి కొత్త వ్యక్తి ని బరిలో ఉంచాలనే ప్రయత్నం లో అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలోనే సురేష్ ఇక్కడే ఉండాలా,కొత్త ప్రాంతానికి వెళ్ళాలా అనే సందిగ్ధంలో పడ్డారు అని అనుయాయులు చెపుతున్న మాట.ఇక నియోజకవర్గంలో అనుకూలతలు, ప్రతికూలతల విషయం పక్కనపెడితే ప్రజల మన్ననలను పొందాలంటే అన్ని వర్గాల ఆమోదం తప్పనిసరి. కానీ వైకాపాలో కొందరు నాయకులు అభ్యర్థి మార్పు కి నేటికీ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారన్న మాట మాత్రం వాస్తవం. అయితే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం నేరుగా ప్రజల దరి చేరింది, ఇది జగమెరిగిన సత్యం. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని కులాలు, మతాలు, పార్టీలకతీతంగా ప్రజలకు అందజేసిన ఘనత ముఖ్యంగా లబ్ధిదారులకు చేసిన ఘనత మంత్రి సురేష్ దక్కుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతి ఒక్కరికి అందజేశారని కానీ ఆయనను తొలగించి ఇతరులను ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయటం అందుకు ప్రయత్నాలు చేయడం తమను ఇబ్బందులకు గురి చేస్తుందని నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు అంటున్నారు.సురేష్ అయితేనే ఎరిక్షన్ బాబు ను ఓడిస్తారని, కొత్త వ్యక్తి వస్తే పరిస్థితి చేజారి పోతుంది అని పార్టీ నాయకులు కొందరు పేర్కొంటున్నారు.





ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy





Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)